ప్రజాశక్తి
ఆదివారం 2 జూన్ 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా ప్రకటించారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ కలిసి శనివారం పరిశీలించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు చెందిన స్ట్రాంగ్‌రూముల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. అధికారులు, పోటీలో ఉండే అభ్యర్థులు, వారి ఏజెంట్లు లోపలికి వెళ్లే మార్గాల సూచిక బోర్డులు స్పష్టంగా ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సంసిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్‌బాషా తెలిపారు. ఈ నెల నాలుగో తేదీన 2లో

వడదెబ్బతో ముగ్గురు మృతి

- శింగరాయకొండలో ఇద్దరు.. • మార్కాపురంలో ఒకరు..


ఆ వైపు కొన్ని..ఈ వైపు కొన్ని..

- కూటమి గెలుస్తుందని కొన్ని సర్వే సంస్థల వెల్లడి
- వైసిపి గెలుస్తుందంటున్న మరికొన్ని సంస్థలు
- ఎగ్జిట్‌పోల్స్ సంస్థల భిన్నాభిప్రాయాలు
- ఉత్కంఠగా వీక్షిస్తున్న ప్రజానీకం..
- రాజకీయవర్గాల్లో చర్చ



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు రానేవచ్చాయి. రాష్ట్రంలో చూస్తే నువ్వానేనా అన్నట్లుగానే ఫలితాలు ఉంటాయని పలు సంస్థల సర్వేల్లో వెల్లడైంది. ప్రముఖ టీవీ ఛానల్‌లో ఒక స్థానం అటూఇటూగా చెరిసగం పార్లమెంటు స్థానాలు ఇవ్వడంతో పాటు పోటీ గట్టిగా ఉందని వెల్లడించింది. కొన్ని సంస్థలు కూటమికి అనుకూలంగా ఎగ్జిట్ ఫలితాలను వెల్లడించగా.. మరికొన్ని మాత్రం వైసిపికి అనుకూలంగా జనం తీర్పు ఉంటుందని ప్రకటించాయి. గతం నుంచి సర్వేలు చేస్తున్న చాణక్య, పీపుల్స్ పల్స్, పయనీర్ వంటి సంస్థలు మాత్రం తెలుగుదేశం కూటమికి అధికారం రాబోతోందని వెల్లడించాయి. ఈ సంస్థలు 100 నుంచీ 130కి పైగా సీట్లు తెలుగుదేశం కూటమికి వస్తాయని అంచనా వేశాయి. వీటితో పాటు మరి కొన్ని సంస్థలూ తెలుగుదేశం కూటమికి అనుకూలంగా ఫలితాలను వెల్లడించాయి. రాష్ట్రంలో పేరున్న ఆరా మస్తాన్ సంస్థ మాత్రం వైసిపికి అధికారం వస్తుందని ఎగ్జిట్ ఫలితాలను వెల్లడించింది. పార్లమెంటు సీట్లలో ఒక్క సీటు మాత్రమే రెండు పార్టీలకు తేడా చూపారు. అసెంబ్లీ స్థానాల్లో వైసిపికి 94 నుంచి 104 స్థానాలు, తెలుగుదేశం పార్టీకి 71 నుంచి 84 స్థానాలు వస్తాయని అంచనా వేశారు. అయితే ఎక్కువ సంస్థలు తెలుగుదేశం కూటమికే ఓటర్లు పట్టం కట్టనున్నట్లు చెబుతున్నాయి. ఎవరి భవితవ్యం ఎలా ఉందో చూడాల్సి ఉందే. అయితే వైసిపికి అనుకూలంగా చెప్పిన సంస్థలు ఫలితాలను చూస్తే నువ్వానేనా అన్నట్లుగానే పోటీ ఉందని తేల్చాయి. రాష్ట్రంలో ఉన్న మీడియా సంస్థలు ఇప్పటి వరకూ ఏ పార్టీకి అనుకూలంగాఉన్నాయో ఆ పార్టీలకే అధికారం దక్కుతుందని ఊదరగొడుతున్నాయి. ఇక ఎగ్జిట్ ఫలితాలు రాజకీయవర్గాల్లో ఉత్కంఠ చర్చకు తావిస్తున్నాయి. ఎక్కడ ఎవరు గెలుస్తారనే దానిపైనా విశ్లేషణలు వస్తున్నాయి. అభ్యర్థులు కూడా ఉత్కంఠగానే వీటిని వీక్షించారు. మరో రెండు రోజులు ఫలితాల కోసం వేచి చూడక తప్పదు. అయితే ఎగ్జిట్‌ఫోల్స్ మిశ్రమంగా ఉన్నాయి. కొన్ని సంస్థలు తెలుగుదేశం వైపు ఉండగా.. మరికొన్ని వైసిపికి అనుకూలంగా ఉన్నందున ఇరుపార్టీలూ గెలుపు ధీమాతోనే ఉన్నాయి.



మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

సమ్మర్ క్యాంప్ నిర్వహణ అభినందనీయం



కొండెక్కిన కూరగాయలు

- డబుల్ సెంచరీ దిశగా బీన్స్
- సెంచరీ దాటేసిన మిర్చి
- పెరిగిన ధరలతో ప్రజానీకం ఇబ్బందులు
- మరో నెల ఇవే ధరలు కొనసాగుతాయంటున్న వ్యాపారులు



ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో కూరగాయల ధరలు కొండెక్కాయి. ఓ వైపు ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు పెరిగిన కూరగాయల ధరలు మరింత హీట్ పెంచుతున్నాయి. బీన్స్ కిలో ధర డబుల్ సెంచరీ, పచ్చి మిర్చి సెంచరీ దాటి డబుల్ సెంచరీ దిశగా పరుగులు పెడుతోంది. వెల్లుల్లి, అల్లం ధరలు అమాంతం పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పెడుతున్నాయి. పెరుగుతున్న ఎండలు, అకాల వర్షాలతో తోటలు పాడవటంతో కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. మరో నెల రోజుల పాటు ఇవే ధరలు కొనసాగుతాయని వ్యాపారులు చెబుతున్నారు.

కూరగాయలు ధరలు పెరగటంతో ప్రజానీకం ఆందోళన చెందు తోంది. బీన్స్, పచ్చిమిర్చి, క్యారెట్, వంకాయలు, దొండ కాయలు, బెండ కాయలు, టమోటా వంటి కూర గాయలు నిరంతరం పెరుగుతున్నాయి. ఈ కూరగాయలన్ని నిత్యం వాడటం, పెరిగిన ధరలు మహిళలను కలవరపెడుతున్నాయి.

కూరగాయలు	రైతు బజార్	మెయిన్ మార్కెట్
బీన్స్	రూ.180	200
పచ్చిమిర్చి	రూ.95	150
క్యారెట్	రూ.60	70
వంకాయ	రూ.45	50
బెండ కాయలు	రూ.45	60
దొండకాయలు	రూ.35	50
ఉల్లిపాయలు	రూ.35	45
అల్లం	రూ.300	350
వెల్లుల్లి	రూ.180	200

తోటలు పాడవటంతో ధరల పెరుగుదల..

పెరుగుతున్న ఎండలు, పలు జిల్లాలలో కురిసిన అకాల వర్షాలకు 2లో

ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగ నున్నందున పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళా శాలలో 14 ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఉండగా, 12 కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు, మిగిలిన రెండు కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తామన్నారు. అఫీషియల్ కమ్యూనికేషన్, పబ్లిక్ కమ్యూనికేషన్, మీడియా సెంటర్ లను ఏర్పాటు చేశామ న్నారు. కళాశాల ప్రవేశ ద్వారం నుంచి 100 మీటర్ల లోపు వాహనాలకు అనుమతి లేనందున అందరూ నడిచి రావాల్సి ఉంటుం దన్నారు. వాహనాలకు పార్కింగ్ జోన్ సిద్ధం చేశామన్నారు. బ్యారికేడ్లు ఏర్పాటు వంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైసులు లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు అధికారులు, సిబ్బంది ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, ఆర్వోలు ఉన్నారు.

కొండెక్కిన కూరగాయలు

(మొదటిపేజీ తరువాయి)

పలు కూరగాయల తోటలు నాశనం కావటం ధరల పెరుగుదలకు కారణంగా కనిపి స్తోంది. గత వారం క్రితం అనంత పురం, మదనపల్లి, పలమనేరులలో టమోటా తోటలు అకాల వర్షాలకు దెబ్బతిన్నాయి. అదేవిధంగా పెరుగుతున్న ఎండలతో కూరగాయల తోటలు వాడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకు పచ్చి మిర్చి కొత్తపట్నం, బాపట్ల, చిన్నగంజాం నుంచి సరఫరా జరిగేది. ఈ ప్రాంతాలలో పంట లేకపోవటంతో కడప జిల్లా మైదుకూరు నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన పచ్చిమిర్చిని మైదుకూరు నుంచి తరలిస్తున్నారు.

అమాంతం పెరిగిన ధరలు

కూరగాయలు ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. 10 రోజుల క్రితం కిలో మిర్చి ధర రూ.40 నుంచి ఉంటే ప్రస్తుతం 95 రూపాయలకు చేరింది. టమోటా ధర రూ.20 ఉంటే ప్రస్తుతం 45 రూపాయలకు చేరింది. బీన్స్ గతంలో రూ.60 ఉంటే ప్రస్తుతం రూ.180కు చేరుకుంది. క్యారెట్ గతంలో రూ.30 ఉంటే అమాంతం పెరిగి 60 రూపాయలకు చేరుకుంది. అల్లం గతంలో కిలో రూ.40 ఉంటే ప్రస్తుతం రూ.180కు చేరుకుంది. వెల్లుల్లి గతంలో రూ.50 ఉంటే ప్రస్తుతం రూ.300కు చేరుకుంది.

నెల రోజులు ఇదే పరిస్థితి

- జి.శ్రీనివాసులు, వ్యాపారి, కొత్తపట్నం రైతు బజార్

కూరగాయల ధరలు మరో నెల రోజులు ఇలానే కొనసాగనున్నాయి. అకాల వర్షాలు, ఎండలకు కూరగాయల తోటలు నాశనం కావటం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం అయితే కూరగాయలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. రైతులు వేసిన కూరగాయల తోటలు ఎదిగి పంట చేతికి రావటానికి మరో నెల పడుతుంది. ఇందుకు తోడు వర్షాలు పడితే పంట చేతికొచ్చే పరిస్థితి. అప్పటి వరకు ఇవే ధరలు కొనసాగనున్నాయి.



శిక్షణా శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులు

ముగిసిన హాకీ వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హాకీ వేసవి శిక్షణా శిబిరం శనివారంతో ముగిసిందని పిఈటి టి రవికుమార్ (హాకీ రవి) తెలిపారు. గత నెల రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణ శిబిరంలో క్రీడాకారులు రాబోయే రోజుల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి, హాకీ పోటీలలో పాల్గొనేందుకు ఈ శిక్షణ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రకాశం జిల్లాలో ఎక్కడా లేని విధంగా మైనంపాడులో ప్రతి సంవత్సరం హాకీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, పీఈటి తిరుమలశెట్టి రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన హాకీ క్లబ్ మైనంపాడు అధ్యక్షులు గొడుగు కాలేషా మాట్లాడుతూ ప్రతి వేసవిలో ఉచితంగా నిర్వహిస్తున్న హాకీ శిక్షణ వలన రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో మైనం పాడు క్రీడాకారులు అధిక సంఖ్యలో ఎంపిక అవుతున్నారని, వీరికి శిక్షణ ఇస్తున్న పిఈటి రవికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, హాకీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. శిక్షణా శిబిరం పట్ల హాకీ ప్రకాశం కార్యదర్శి ఏ సుందరరామిరెడ్డి జిల్లా ఎస్‌జీఎస్ సెక్రెటరీ వనజ సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్స్ అందించటం జరిగింది.

పుస్తకాలతో జ్ఞానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుస్తకాలు ఎంత చదివితే అంత జ్ఞానం పెరుగుతుందని యర్రగొండపాలెం గ్రంథ పాలకురాలు కటికల ఝాన్సీ అన్నారు. వేసవి శిక్షణా కార్యక్రమంలో భాగంగా శనివారం యర్రగొండపాలెం లోని గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. జాతీయ నాయకుల చరిత్రలు వివరించారు. వ్యాసరచన పోటీలు పెట్టారు. క్విజ్ పోటీలు పెట్టి టీములను ప్రోత్సహించారు. అనంతరం డ్యాన్స్ పోటీలు నిర్వహించి విద్యార్థులను ఉత్తేజ పరిచారు. 7వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వంట నిర్వాహకులకు శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశపు భవనంలో శనివారం ఎంఈవో పి ఆంజనేయులు అధ్యక్షతన ఎంఈవో-2 మల్లు నాయక్ నిర్వహణలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట వారికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార విలువలను పెంచేందుకు ప్రభుత్వ మెనూ ఆధారంగా వంట నిర్వాహకులు పాటించవలసిన పద్ధతులను, జాగ్రత్తలను వివరించారు. ఆధునిక డిజిటల్ టెక్నాలజీ ఉపయోగించి శిక్షణను ఇచ్చారు. అనంతరం వంటపై పోటీలు నిర్వహించారు. వంట నిర్వాహకులు తయారు చేసిన మధ్యాహ్న భోజన పదార్థాలను పరిశీలించారు. మొదటి



విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

బహుమతిగా అమానుగుడిపాడు పాఠశాలకు చెందిన శివమ్మ, రెండో బహుమతిని యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జుబేద, మూడో బహుమతి యర్రగొండపాలెం జడ్‌పి హైస్కూల్‌కు చెందిన పార్వతి గెలుచుకున్నారు. వీరితో పాటు ఆరు కన్సోలేషన్ బహుమతులు, మరో 45 ప్రత్యేక బహుమతులు అందజేశారు.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ జడ్జి వారి కోర్టులో

OS No : 214/18

Between

గోస్టు దయాసాగర్‌రావు ...వాది

మరియు

గాదంశెట్టి నారాయణమ్మ వగైరాలు ... ప్రతివాదులు

నోటీసు

To

D6) కనమర్లపూడి కిషోర్ బాబు,
తండ్రి రామారావు, రమ్య ఫ్యాన్సీ షాపు,
నెల్లూరు రోడ్డు, పామూరు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసు పంపిననూ తీసుకోనక కాలాయాపన చెయు చున్నందున మీ నోటీస్ నిమిత్తం కోర్టు వారు పేపర్ ప్రకటన ఆర్డర్ వేసినారు వాయిదా తేదీ 20-06-2024 న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు గాని మీ లాయర్ ద్వారా గాని హాజరు కాగలరు లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరు

// కోర్టువారి ఉత్తర్వులమేరకు //

ఒంగోలు

తేది : 01-06-2024 ఇట్లు

కె.చంద్రశేఖర్
అప్పిలెంట్ తరపు అడ్వకేటు
కోర్టు వీధి, ఒంగోలు

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE

A.R.C.49 OF 2023

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Ongole ...Plaintiff
AND
Pitchala Siva Krishna Reddy & Others ......Defendants

OPP-4:- Velpuri. Pradyumna S/o V.Srihari Rao, Aged about 39 years, D.No.3-94 Near Boddurai, Throvagunta, Ongole, Prakasam Dist. Pin:523262.

OPP-5:- Maddela. Nagaranganayakulu, S/o M. Krishnaiah, Aged about 48 years, Occ:- Police Constable AR- 2977 S.P Office, Ongole (Po), Prakasam Dist. R/o: Flat No. 14 Amaravathi Nagar Lingareddy Apartments, Kurnool Road, Ongole Prakasam Dt.Pin:523002.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 9,92,095/- with subsequent interest and costs and the matter stands posted to 21-06-2024 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.Rep.Branch Manager / Foreman.

CHANGE OF NAME

I, **SHAJADI BEGUM MOHAMMED** (Old Name), W/O **MOHAMMED JAMALUDDIN** resident of 3-19-6, I.L.T.D. Colony, Kothapet, Vetapalem Mandal, Prakasam District, A.P., India, I have changed my name as **MOHAMMED SAHAJADI BEGUM** (New Name) W/o **MOHAMMED JAMALUDDIN** Hereafter my name is known as **MOHAMMED SAHAJADI BEGUM** W/o MOHAMMED JAMALUDDIN.

జనరల్ నోటీసు

మహారాజశ్రీ రేపల్లె సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ వారి కోర్టులో

Succession O.P 4/2024

బిట్వీన్

నర్రా రామకృష్ణ ...... పిటిషనర్

ఎదిరి

Nil ..... రెస్పాండెంట్స్

ఇందుమూలంగా యావన్మంది, ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న కోర్టులో పై నంబరు పిటీషనరు తల్లి గారైన కరేటి శివపార్వతి గారు ది 28-01-2024న ఇంటిస్టేట్ గా చనిపోయినందున సదరు చనిపోయిన కరేటి శివపార్వతి గారికి చెందినటువంటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేపల్లె బ్రాంచ్ నందు ఉన్నటువంటి సేవింగ్ ఖాతా నెం11090603658 లో ఉన్నటువంటి మొత్తమును పొందుటకు వారసత్వ ధ్రువీకరణ పత్రమును ఇప్పించవలసిందిగా కోరుచు పై కోర్టులో పై నెంబరు పిటిషను S.O.P 4/2024 దాఖలు చేసి ఉన్నారు. కావున పై విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నఎడల ది. 24-06-2024వ తేదీన ఉదయం 10: 30ని, లగాయితు పై కోర్టు వారి ఎదుట హాజరై వారి ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనియెడల పరోక్షమున సదరు పై నెంబరు పిటీషనును విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం జారీ చేయబడినది.

వాయిదా:24-06-2024.

ఆయుబ్ ఖాన్
అడ్వకేట్ రేపల్లె
బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు చీరాల

EP NO : 43/2023

IN

OS : NO : 211/2022

Between : శవనం విజయభాస్కర్‌రెడ్డి .... DHR

AND

పులి వినాయకుడు ..... JDR

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖల ఆస్తిని గౌరవిణులైన చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ది :18-6-2024 న ఉదయం 10:30 నిముషాలు కు వేలం జరుపబడును. షెడ్యూల్ దాఖల ఆస్తిని వేలంలో పాల్గొని పాడదలచిన వారు కోర్టు నందు హాజరై వేలంలో పాల్గొనగలరు.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

షెడ్యూలు

ప్రకాశం జిల్లా చీరాల స.డి చీరాల మండలం చీరాల శివారు చీరాల నగర్ (పాత చీరాల) గ్రామ పంచాయతీ సరియగు చీరాల గ్రామ సర్వే నెంబర్ : 441/1 విస్తీర్ణం య 0.62 1/2 సెంట్ల శేరి మెట్ట భూమికి హద్దులు

తూర్పు : శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారి దేవుని మాన్య భూమి హద్దు
దక్షిణం : పులి ముసలయ్య గారి భూమి హద్దు
పడమర : పులి కృష్ణారావు భూమి హద్దు
ఉత్తరం : దివి అప్పలాచార్యులు గారి భూమి హద్దు

వేలం తేది : 18-6-2024

చీరాల

ది :01-06-2024 **DHR తరుపు న్యాయవాది**

మోపూరు తారాక రామారావు
అడ్వకేట్ బి.ఏ. ఎల్.ఎల్.బి
వసుంధర కాంప్లెక్స్, షాప్ నెంబర్ 111 ,
ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర చీరాల.
Cell : 9848442805

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

AS NO : 7/2023

Between

కాటూరి సంజీవ కుమారి వగైరాలు ... అప్పిలెంట్స్

మరియు

పేర్ల మోహనరావు వగైరాలు ... ప్రతివాదులు

నోటీసు

To

R11) గోపి శెట్టి శ్రీనివాసరావు,
తండ్రి కోటయ్య, బండ్లమిట్ట, ఒంగోలు.

R13) వాడవల్లి లక్ష్మి, వినాయక గుడి దగ్గర,
గంటాపాలెం, ఒంగోలు.

R16) బండారు పద్మావతి, భర్త ఏడుకొండలు,
గంటాపాలెం,ఒంగోలు.

R34) బండారు రంగనాథ్,
తండ్రి (లెట్) కోటేశ్వరరావు, బండారు వారి వీధి,
డోర్ నెంబర్ 5-7-19, బండ్ల మిట్ట, ఒంగోలు.

R37) అంకసాల రంగారావు
తండ్రి ఆదిశేషయ్య,కేరాఫ్ అంకశాల వెంకటేశ్వర్లు,
పోకల వారి వీధి, బండ్ల మిట్ట ఒంగోలు,

R43) పోకల భాగ్యలక్ష్మి, తండ్రి యలమంద,
పోకలవారి వీధి, బండ్ల మిట్ట, ఒంగోలు.

పై నెంబర్ అప్పిలులో మీకు ఎన్నిసార్లు నోటీసు పంపిననూ తీసుకోనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం పేపర్ ప్రకటనకు ఆర్డర్ వేసినారు వాయిదా తేది 20-06-2024 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టునకు మీరు గాని మీ లాయర్ ద్వారా గాని హాజరుకాగలరు లేనియెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించెదరు

// కోర్టువారి ఉత్తర్వులమేరకు //

ఒంగోలు

తేది : 01-06-2024 ఇట్లు

కె.చంద్రశేఖర్
అప్పిలెంట్ తరపు అడ్వకేటు
కోర్టు వీధి, ఒంగోలు

ప్రకటన

నా క్లయింటు ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం, పేర్నమిట్ట గ్రామ కాపురస్తురాలు కత్తినేని వెంకట సుబ్బయ్య భార్య ధనమ్మ నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయడం ఏమనగా,

నా క్లయింటుకు పేర్నమిట్ట గ్రామము సర్వే నెం.137/2 మరియు 137/3 లో స్వార్జితపు ఆస్థి ఉండి యున్నది. గతంలో అనగా 1994 సం., సెప్టెంబరు నెల 16 తేదిన ఒంగోలు టౌన్ భాగ్యనగర్ వాస్తవ్యుడు కాసు పెద్ద శేషయ్య నాయుడు కుమారుడు వరప్రసాదు కి నా క్లయింటు మరియు నా క్లయింటు భర్త జనరల్ పవర్ ఇచ్చియున్నారు. అది సంత నూతలపాడు సబ్ రిజిష్టరు కార్యాలయములో దస్తావేజు నెం.71/94 గా నమోదు అయి ఉన్నది. ఇటీవల మా క్లయింటు ఇచ్చిన జి.పి.ఎ హెూల్డర్ గతించినాడని తెలిసినది. ప్రస్తుతము నా క్లయింటు స్వాధీన అనుభవంలో ఉండి యున్నది. కావున జి.పి.ఎ తీసుకొనిన వారు గతించిన తరువాత ఆ జి.పి.ఏ రద్దు అయిపోయినదని భావించ వలెను. నా క్లయింటు ఇచ్చిన జి.పి.ఎ రద్దు అయిపోయినది. ఆ సర్వే నెంబరు మీద నాక్లయింటుకు తప్పా ఇంక ఎవరుకునూ సంపూర్ణ అధికారం ఉండలేదు. కావున ఈ ప్రకటన వెలువడిన వారం రోజుల లోపు ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూలు

సంతనూతలపాడు సబ్ రిజిష్టరు - పేర్నమిట్ట గ్రామ పంచాయితీ - పేర్నమిట్ట గ్రామ సర్వే నెం.137/2 మరియు 137/3 లో య.2.15 సెంట్ల విస్తీర్ణమునకు సంబంధించిన హద్దులు :

తూర్పు : కత్తినేని వెంకటసుబ్బయ్య వగైరాల భూమి
దక్షిణం : మచ్చా కోటయ్య, ఆకుల వెంకట సుబ్బయ్య గార్ల భూమి కొంతవరకు నరవ కొంతవరకు
పడమర : మీనాక్షమ్మ భూమి
ఉత్తరం : మచ్చా రామయ్య, ఆకుల వెంకటసుబ్బయ్య వగైరాల భూమి

ఈ హద్దుల మధ్య య.2-15 సెంట్లు లేక 8700 చ.మీటర్లు మెట్ట కోరు భూమి.

ఇట్లు

కె.నాగేశ్వరరావు
అడ్వకేట్, ఒంగోలు
సెల్ : **9703102929**

ప్రజాశక్తి
3
ఆదివారం 2 జూన్ 2024



వైవి.సుబ్బారెడ్డితో మంత్రి ఆదిమూలపు సురేష్

సుబ్బారెడ్డిని కలిసిన మంత్రి సురేష్

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాజ్యసభ సభ్యులు వైవి. సుబ్బారెడ్డిని రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లిలో వైవి.సుబ్బారెడ్డి మంత్రి సురేష్ శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన అసెంబ్లీ. పార్లమెంట్ ఎన్నికలు, కొండేపి నియోజకవర్గంలో పార్టీ తీరు, ప్రకాశం జిల్లాలోని వివిధ అస్లెంబీ నియోజక వర్గాల్లో వైసిపి గెలుపోటములపై వారిద్దరూ చర్చించుకున్నారు.

పిల్లలను గుర్తించేందుకు సర్వే

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను బడుల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఇఒలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి తెలిపారు. బడిలో నమోదు కాని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించేందుకు ఐఇఆర్‌పిల ద్వారా ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సర్వే విధానాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందికి పలు సూచనలు చేశారు..ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌పిలు వి.వెంకటరావు, కె.రంజిత్ పాల్గొన్నారు.

టంగుటూరు : మండల పరిధిలోని పుల్లారెడ్డిపాలెం, ఆలకూరపాడు, వల్లూరు గ్రామాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించేందుకు శనివారం సర్వే నిర్వహించినట్లు టంగుటూరు–2 ఎంఇఒ తన్నీరు బాలాజీ తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారినే బడుల్లో చేర్చేందుకు ఈ సర్వే నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు శ్రీదేవి, ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-దర్శి

వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు స్లోసైకిలింగ్. నీతి కథలు, క్యారమ్స్ రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథా పాలకురాలు విజయ కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన విద్యుత్ సామగ్రి గుర్తింపు

ప్రజాశక్తి-కొండపి

విద్యుత్ పరికరాలు అక్రమంగా దాచిపెట్టినట్లు వచ్చిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు మండల పరిధిలోని పెట్లూరు గ్రామంలో శనివారం దాడులు నిర్వహించారు. ఓ పాడుబడిన ఇంటిలో వ్యవసాయానికి సంబందించిన పరికరాలు నిల్వ చేసి ఉండటాన్ని గుర్తించారు. ఈ విషయం గురించి విద్యుత్ ఎఇకి సమాచారం అందించారు. విద్యుత్ ఎఇ ఘటనా స్థలానికి చేరుకొని అవి విద్యుత్ శాఖకు సంబంధించినవి కాదని, ఓ కాంట్రాక్టర్‌కు సంబంధించినవి చెప్పారు. దీంతో అధికారులు కాంట్రాక్టర్‌ను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పి సామగ్రి తనదేనని తెలిపాడు. దీంతో అధికారులు సామగ్రి వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎడిఎ మాట్లాడుతూ విద్యుత్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి కాంట్రాక్టుకు అందించిన సామగ్రి సక్రమంగా ఉందా లేదా అని విచారించి ఉన్నత అధికారులకు నివేదిస్తామని తెలిపారు.



విద్యుత్ సామగ్రిని పరిశీలిస్తున్న ఎడిఎ

నిమ్మతోటలు పరిశీలన

ప్రజాశక్తి హనుమంతుని పాడు

మండలపరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ రైతులు సాగు చేసిన నిమ్మ తోటలను మండల ఉద్యానశాఖ అధికారి ఎం.అంజలి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. తెగుళ్ల మరియు నీటి యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. నీటి యాజమాన్య విషయంలో కొద్దిపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా వేసవిలోనూ నాణ్యమైన దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. నేల స్వభావం, వాతావరణం, మొక్క వయసు ఆధారంగా ఎంత నీరు పెట్టాలన్నది ఆధారపడి ఉంటుందన్నారు. పూత,పిందె దశలో తోటలకు క్రమం తప్పకుండా నీరందించాలన్నారు. డ్రిప్పు పద్ధతి ద్వారా నీరుపెడితే తెగుళ్లను నివారించవచ్చునని తెలిపారు. నేరుగా మొక్కను తాకేలా నీరు పెడితే వేర్లు దెబ్బతిని మొక్క ఎండిపోయే ప్రమాదం ఉంటుందన్నారు కార్యక్రమంలో విఎఒ సుమ పాల్గొన్నారు.

'విజయశ్రీ'లో రాయితీపై వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడు య్కేషనల్ సొసైటీ మరియు విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక విజయశ్రీ హాస్పిటల్ గురువారం 50 శాతం రాయితీపై వైద్యపరీక్షలు నిర్వహించారు. రాయితీ వైద్యపరీక్షలకు 32 వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన 50 రాయితీపై వైద్యపరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జీర్ణ కోశ వ్యాధులపై డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రజలకు అవగాహన కల్పించారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

బైకు అదుపుతప్పి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-చీమకుర్తి

బైకు అదుపు తప్పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను ఢీకొన్న ఘటనలో ఓ విద్యార్థి మృతి చెందాడు. మరో ఇద్దరు విద్యార్థులకు గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని పి.నాయుడుపాలెం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో తొరటి ఐజక్(14) తొరటి చందు, తొరటి అనంతకుమార్ బైకు నడపటం నేర్చుకుంటున్నారు. అందులో భాగంగా బైకుపై పాటిమీదపాలెం శివారు ప్రాంతానికి వెళ్లారు. అదే సమయంలో బైకు అదుపు తప్పి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను ఢీకొంది. తొరటి ఐజక్ అక్కడిక్కడే మృతిచెందాడు. తొరటి అనంత కుమార్, తొరటి చందుకు గాయాలయ్యాయి. మృతుడు ఐజాక్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

బంగారం స్వాధీనం

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఓ వ్యక్తి వద్ద నుంచి 840 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... నరసరావుపేటకు చెందిన వరలక్ష్మి జ్యూలరీ షాపు యజమాని అర్వపల్లి శ్రీనివాసరావు 840 గ్రాముల బంగారంతో మండల పరిధిలోని పుట్టావారి పాలెం అడ్డ రోడ్డు జంక్షన్ వద్ద బస్సు దిగాడు. చేతి సంచి ఉండటంతో పోలీసులు తనిఖీ చేశారు. సంచిలో 840 గ్రాములు బంగారం ఉంది. దాన్ని పోలీసులు సీజ్ చేశారు. తాను ప్రొద్దుటూరు నుంచి బంగారం తీసుకొస్తున్నట్లు జ్యూలరీ దుకాణం యజమాని శ్రీనివాసరావు తెలిపారు.

యువతిని మోసగించిన వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రేమిస్తున్నానంటూ నమ్మించి ఓ యువతిని గర్భవతిని చేసి అనంతరం పెళ్లికి నిరాకరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. స్థానిక రైల్వే గేటు సమీపంలో నివాసముంటున్న ఓ యువతిని రైలుపేట దళితవాడకు చెందిన పిల్లి కార్తీక్ అనే యువకుడు ప్రేమిస్తున్నానంటూ నమ్మించాడు. అనంతరం ఆమెతో శారీరకంగా కలిశాడు. దీంతో ఆ యువతి గర్భం దాల్చింది. ఈ విషయం కార్తీక్ చెప్పి తనను పెళ్లి చేసుకోవాలని కోరింది. అందుకు కార్తీక్ ఒప్పుకోలేదు. గంత్యరం లేక ఆ యువతి జరిగిన విషయం గురించి తమ తల్లిదండ్రులకు చెప్పింది. వారు వైద్యశాలకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. ఆ యువతి ఐదు నెలల గర్భవతి అని వైద్యులు నిర్ధారించారు. దీంతో కార్తీక్ ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు వివరించారు. తమ కుమారైకు కార్తీక్‌తో పెళ్లి చేయాలని కోరారు. అందుకు వారు కూడా అంగీకరించలేదు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కార్తీక్‌పై 376, 417 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. తనను మోసగించిన కార్తీక్ పెళ్లి చేసుకోవాలని లేకుంటే ఆందోళన చేపడతామని బాధిత యువతి తెలిపింది.

భీమావారిపాలెంలో చోరీ

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల పట్టణంలోని భీమావారిపాలెం రామాలయం ఎదుట నివసిస్తున్న అందెల మల్లేశ్వరరావు ఇంట్లో శనివారం చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోని బీరువాను పగుల కొట్టి అందులో దాచిన 15 సవర్లు బంగారు ఆభరణాలు, రూ.1.75లక్షల నగదు తీసుకెళ్లినట్లు బాధితుడు మల్లేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీ స్టాల్ నిర్వహించుకునే మల్లేశ్వరరావు తెల్లవారు జామున దుకాణం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా తీసుకుని దొంగలు బీరువా పగలగొట్టి బీరువాలోని నగదు, బంగారం అపహరించుకపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిఐ శ్రీనివాసులు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక పొట్టి శ్రీరాములు వీధిలోని శ్రీసువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ స్వామి వారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకాయమ్మను ఆలయ కమిటీ సభ్యులు వెంకాయమ్మను సన్మానించారు. టిడిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్ దంపతులు కూడా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. తాళ్లూరు మండలం దోసకాయలపాడు గ్రామంలో హనుమ జయంతి నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

టంగుటూరు : టంగుటూరు గ్రామ చావిడి వద్ద పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పోతుల రామారావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఈ కార్యక్రమంలో పోతుల రాజేంద్ర ప్రసాద్, నరశింహారావు, పోతుల కృష్ణారావు, మాజీ సర్పంచి బెల్లం జయంతి బాబు, పమిడి పెద సుబ్బానాయుడు, చిన సుబ్బానాయుడు, పమిడి కోటయ్య, తులసిరావు, నార్నె హరిబాబు, కామినేని కోటేశ్వరరావు బెజవాడ వెంకటేశ్వర్లు, గడిపూడి నరశింహారావు, చదలవాడ వేణు. కసుకుర్తి శ్రీధర్, కందులూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.



దర్శిలో పూజలు నిర్వహిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

సిఎస్.పురం :మండల పరిధిలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. సి.నాగులవరం గ్రామంలోని వీరభద్ర వీరాంజనేయస్వామి ఆలయం, సిఎస్.పురంలోని పామూరు రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలోనున్న శ్రీవేణుగోపాలస్వామి ఆళ్వారాజుల దేవస్థానంలో హనుమాన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెంట్యాల జ్యోతి శ్రీనివాసరావు, పూజారి దీవి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఊరచెరువులో వేంచేసియున్న శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి నిర్వహించారు.

ఒంగోలు : ఒంగోలు నగర పరిధిలోని ఉత్తర బైపాస్ వద్ద వేంచేసియున్న శ్రీఅభయ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పాలాభిషేకం, లక్ష మల్లెలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొఠారి పెద్దబాబు, కొఠారి సంజీవరావు, కొఠారి చిరంజీవి, కొఠారి హనుమాన్, కొఠారి ఠాగూర్, కొఠారి నందు, తెల్లగడల రాజ్యలక్ష్మి, ద్వారకా నాథ్, తెల్లగడ్లల లక్ష్మి గాయత్రి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు

- కౌంటింగ్ కేంద్రం వద్ద నిబంధనలు పాటించాలి
- ఎస్పీ వాకుల్ జిందాల్ హెచ్చరిక



మాట్లాడుతున్న ఎస్పీ వాకుల్ జిందాల్

ప్రజాశక్తి - చీరాల

శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసే వారిపై తీవ్రంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌ను ఆయన శనివారం సందర్శించారు. ఓట్ల లెక్కింపు సమయం, తదనంతరం చోటుచేసుకున్న ఘటనలపై నమోదైన కేసుల దర్యాప్తులో పురోగతి పరిశీలించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు గురించి పోలీసు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. నేటి నుండి జూన్ 5వరకు సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాల్లో పోలీసు పికెట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. పెట్రోలింగ్ పార్టీల ద్వారా నిరంతరం గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో పట్టణంపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ఆ రోజు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జూన్ 3 నుండి 5వరకు గుంపులుగా చేరవద్దని అన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాలు, అభ్యర్థుల గృహాలు, కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాలు వంటి ప్రదేశాల్లో ఎవరు చేరవద్దని సూచించారు. పట్టణంలో రెండు డ్రోన్లతో నిఘా ఉంచామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఒకచోట చేరితో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పట్టణంలో పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలు ఎక్కువగా ఉన్నాయని, వారిపై నిరంతరం నిఘా ఉంచామని తెలిపారు. ఓట్ల లెక్కింపు ముందు రోజు నుండి తరువాత రోజు వరకు బయట సంచరిస్తే అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని అన్నారు. కేసుల్లో ఇరుక్కుంటే జీవితంలో ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఘర్షణలకు పాల్పడే వారిని జిల్లా బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. శాంతి యుత వాతావరణంలో ఓట్ల లెక్కింపుకు సహకరించాలని కోరారు. భద్రతా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. డిఎస్పీ బి ప్రసాద్, సిఐలు, ఎస్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రేపల్లె : ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, ఒకరిపై మరొకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసుకొని ప్రశాంత వాతావరణంకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి మురళీకృష్ణ హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఓట్ల లెక్కింపు ఏజెంట్లకు లెక్కింపు ప్రక్రియలో పాటించాల్సిన విధివిధానాలను వివరించారు. 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్టు అమల్లో ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపుకు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్లు బాపట్ల పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసువారికి సహకరించాలని కోరారు. లెక్కింపు కేంద్రాల వద్ద ఏజెంట్లు ఇతరులను తీసుకు రాకూడదని తెలిపారు. లెక్కింపు కేంద్రాల లోపలకు ఏజెంట్లు ఫారం 18తో పాటు గుర్తింపు కార్డు కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతి స్తారని చెప్పారు. లెక్కింపులోనికి ఇంకు పెన్నులు, ఇంకు బాటిల్స్, అగ్గిపెట్టెలు, సెల్‌ఫోన్ వంటి వస్తువులు తీసుకెళ్లకూడదని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్ల వాహనాలను వారికి కేటాయించిన ప్రదేశాల్లో పోలీసుల సూచన మేరకు పార్కింగ్ చేసుకో వాలని సూచించారు. ట్రాక్టర్లు, కార్లు, ఇతర వాహనాల్లో మనుషులను తీసుకొని రాకూడదని హెచ్చరించారు. ఒక్కసారి లెక్కింపు కేంద్రం లోపలకు అనుమతించిన ఏజెంట్లు లెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు బయటకు వచ్చే అవకాశం లేదని అన్నారు. లెక్కింపు హాలులోకి అనుమతించిన ఏజెంట్లు అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్ళవలసి వస్తే ఆర్‌ఓ అనుమతి తప్పనిసరిగా తీసుకొవాలని తెలిపారు. ఏజెంట్లు, అభ్యర్థులు కౌంటింగ్ సెంటర్లోపల సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటారని సూచించారు. కౌంటింగ్ హాల్లో ఏజెంట్లు, అభ్యర్థులు గొడవలు పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభ్యర్థులు, ఏజెంట్లును పూర్తిగా తనిఖీ చేసిన తరువాత మాత్రమే లెక్కింపు కేంద్రం లోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కంపు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐలు నజీర్ బేగ్, శ్రీనివాసరావు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు : ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 4వరకు 144 సెక్షన్, 30పోలీసు యాక్టు అమలులో ఉంటుందని స్థానిక ఎస్ఐ రమేష్ తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణా సంచా కాల్చడం, విజయోత్సవ ర్యాలీలు చేయడం, కార్యకర్తలు, అభిమానులకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేయడం నిషేధమని అన్నారు. ప్రధాన కూడళ్లలో నలుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడటం, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ప్రసంగాలు చేసుకోవడం నిషిద్ధమని అన్నారు. జూన్ 4న క్రయవిక్రయాల కొరకు ఎవరూ దుకాణాలు తెరవకూడదని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు అందరూ సహకరించాలని కోరారు.



పోలీసు సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి మురళీకృష్ణ

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



సభలో మాట్లాడుతున్న సాంబశివరావు

ప్రజాశక్తి - బాపట్ల

వ్యవసాయ విద్య కేవలం ఉద్యోగం పొందడానికే కాకుండా వ్యవసాయ పారిశ్రామిక కేంద్రాల స్థాపన లక్ష్యంతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ప్రిజం క్రాప్ సైన్స్ డైరెక్టర్ సిహెచ్‌పివి సాంబశివరావు అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాల 79వ వార్షిక హాస్టల్ దినోత్సవం సభలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ విద్య ద్వారా అన్నదాతకు దోహదపడే ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లోని వ్యవసాయ విద్యకంటే మన దేశంలోని వ్యవసాయ విద్య ఉన్నత ప్రమాణాలతో ఉంటుందని అన్నారు. విద్యార్థులు స్వతహాగా ఎదగాలనే ఆశయాన్ని కలిగివుండాలని అన్నారు. ఎంటర్ ప్రెన్యూర్లుగా వ్యవసాయ అనుబంధ సంస్థలు స్థాపించి, తమ కష్టమే పెట్టుబడిగా భావించి సాగితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని చెప్పారు. జిఎస్‌టి అడిషనల్ కమిషనర్ పి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకొని చదవాలని అన్నారు. ప్రధానంగా సెల్ ఫోన్ వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సెల్‌ఫోనుకు బానిసైతే జీవితంలో అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల్లో బాలికల కోసం అధునాతన వసతులతో నూతన వసతి గృహ నిర్మాణానికి రూ.5.4కోట్లు మంజూరైనట్లు తెలిపారు. అథ్లెటిక్స్‌లో విద్యార్థులను ప్రోత్సహించడానికి 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ సిద్ధం చేశామని తెలిపారు. సభలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పి సాంబశివరావు, రిజిస్ట్రార్ కె గురువారెడ్డి, హాస్టల్ వార్డెన్ కె చంద్రశేఖర్, బాలికల హాస్టల్ వార్డెన్ వి ప్రసన్నకుమారి, ఎస్ఆర్ కోటేశ్వరరావు, పులి మోహనరావు పాల్గొన్నారు.



అవార్డు అందుకున్న విద్యార్థిని అభినందిస్తున్న రామకృష్ణ

సెయింట్‌ఆన్స్ విద్యార్థికి అవార్డు

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో నాల్గవ సంవత్సరం ఇంజనీరింగ్ పూర్తయిన విద్యార్థి రాష్ట్రస్థాయిలో జరిగిన ఇంటర్న్‌షిప్ పోటీల్లో జిల్లా స్థాయిలో అవార్డు సాధించాడని కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల ఫ్యూచర్ స్కిల్ ఎక్స్‌పర్ట్ ఇన్‌టర్న్‌షిప్ నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయి అవార్డును తమ కళాశాల విద్యార్థి ఎం జెస్సిబాబు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. కళాశాల్లో ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) విభాగంలో ఇటీవల నాల్గవ సంవత్సం పూర్తి చేశాడని ఐఒటి విభాగ ఇన్చార్జి హెచ్‌ఒడి వివి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఐఒటి హెచ్‌ఒడి ఎస్ ఇంద్రనీల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది జెస్సి బాబును అభినందించారు.



అన్నదానం చేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - వేటపాలెం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాండ్రపేటలోని గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు బట్ట మోహనరావు మాట్లాడుతూ తాము చేపట్టిన అన్నదాన కార్యక్రమం ఈ నెలాఖరుకు వంద రోజులు పూర్తి చేసుకుంటుందని అన్నారు. అన్నదానంకు సహకరించిన రోటరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తాము చేపట్టే సేవా కార్యక్రమాలకు రోటరీ సభ్యులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు. 60 మంది నిరుపేదలకు అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఎవి సురేష్ బాబు, విద్యుత్ శాఖ రిటైర్డ్ ఎఈ యారాసు గణపతి, గుత్తి పరంజ్యోతి, సీతారామయ్య, రోహిణి కుమార్ పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ కృష్ణయ్య

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి - అద్దంకి

ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈనెల 3న సాయంత్రం 5గంటల నుండి 144 సెక్షన్, 30పోలీసు యాక్టు అమల్లో ఉంటుందని సీఐ కృష్ణయ్య తెలిపారు. పట్టణంలో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలు తనిఖీలు చేసి అనుమానితులపై నిగా పెట్టామని అన్నారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కంపు రోజు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేయాలని సూచించారు. ప్రజలు బయట తిరగకుండా ఉండాలని కోరారు. ఓట్ల లెక్కింపు అనంతరం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నాట్స్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం శనివారం నిర్వహించారు. జానపద, సాంస్కృతిక, సంబరాల సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులకు సేవా పురస్కారాలు అందజేశారు. గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో మండలంలోని గుళ్లపల్లికి చెందిన ఉపాధ్యాయులు కాటూరి నాగేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా 30 మంది ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షులు, గుంటూరు జిల్లా పెదనందిపాడుకు చెందిన బాపయ్య చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మలేరియా దినోత్సవ ర్యాలీలో వైద్య సిబ్బంది

మలేరియా మాసోత్సవాలపై ర్యాలీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా దినోత్సవం సందర్భంగా డాక్టర్ డిఎల్ పద్మజ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు. మలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రజలు తగిన జాగ్రత్త వహించాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ దోమల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే మలేరియా వ్యాధికి దూరంగా ఉండవచ్చని అన్నారు. మలేరియా వ్యాధికి ప్రభుత్వ వైద్యశాల్లో అవసరమైన సత్వర చికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. వైద్యుల సలహా మేరకు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మలేరియా వ్యాధి నిర్మూలనకు నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న వాకార్స్ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

ఎన్ఆర్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గరల్స్ హైస్కూల్ సెంటర్ నందు 25వ రోజు గుర్రం బదిరినాథ్, గుంటూరు రామమోహనరావు సహకారంతో 3వేల మందికి మజ్జిగ శనివారం పంపిణీ చేశారు. వాకర్స్, క్రీడాకారులకు వేసవి దాహం తీర్చుటకు రెండు నెలలుగా రోజుకు 4క్యాన్ల మంచి నీళ్ళు ఏర్పాటు చేస్తున్నా మని అన్నారు. పేరాల కూరగాయల మార్కెట్ ఎదురు 17 రోజులు నుండి చలివేంద్రం వేర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, అమరా వీరాంజనేయులు, బదిరినాథ్, గుద్దంటి రమేష్ బాబు, షేక్ దరియా సాహెబ్, చింతా రమేష్, సుబ్బారావు, రామారావు, రాధాకృష్ణ, శ్రీనివాసరావు, మధుసూధనరావు పాల్గొన్నారు.

సమ్మర్ అలవెన్స్‌ను పునరుద్ధరించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి- టంగుటూరు

ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్‌ను పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కందులూరు గ్రామంలో కూలీలకు నిర్వహిస్తున్న ఉపాధి పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి కూలీలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో గతంలో ఫిబ్రవరిలో చేసిన పనికి 20 శాతం, మార్చిలో చేసిన 30 శాతం, ఏప్రిల్, మే నెలల్లో చేసిన పనులకు 35 శాతం వేతనాన్ని పెంచి అదనపు పారితోషికంగా ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం సమ్మర్ అలవెన్స్‌ను రద్దు చేసినట్లు తెలిపారు. గత వారం రోజులుగా రాష్ట్రంలో 50 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతున్నట్లు తెలిపారు. అదే విధంగా వడగాలులు వీస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ పేదలు పొట్ట కూటి కోసం ఉపాధి పనులకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఏదైనా ఊహించని ప్రమాదం


కూలీలతో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

జరిగితే వారి జీవితాలు దుర్భరంగా మారుతాయని తెలిపారు. గతంలో పలుగు, పార, తట్ట లాంటి పని ముట్లు ప్రభుత్వ నిధులతో కొని కూలీలకు ఇచ్చే వారని తెలిపారు. ప్రస్తుతం వాటిని ఇవ్వడం లేదన్నారు. తిరిగి పునరుద్ధరించాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వి.మోజెస్ మాట్లాడుతూ కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు. పని అడిగిన వారందరికీ పని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

మద్దిపాడు : ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు


మద్దిపాడులో కూలీలతో మాట్లాడుతున్న ఉబ్బా వెంకటేశ్వర్లు

కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని కీర్తిపాడు నిర్వహిస్తున్న ఉపాధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉబ్బా వెంకటేశ్వర్లు కూలీలకు గతంలో మాదిరిగా మంచినీరు, మజ్జిగ, పనిముట్లు, సమ్మర్ అలవెన్సు ఇవ్వాలన్నారు.పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బూరగ శ్రీను, గుండాబత్తిన అంజయ్య, అల్లడి బాబూరావు, వరదయ్య, కూలీలు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న అబ్దుల్ గఫార్

నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల పట్టణంలోని నీటి సమస్య తీవ్రమైనదని భూగర్భ జలాల పెరిగే విధంగా ఉన్నత అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని ఎనిమిదో వార్డులోని ఉప్పు రోడ్డులో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు నీటి సమస్య గురించి చైర్మన్ దష్టికి తీసుకొచ్చారు. చైర్మన్ అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో నీటి సమస్యను పరిష్కరించారు. శాశ్వత పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాస్మిన్ ఆజాద్ ,ఎఎంసి డైరెక్టర్ శ్రీనివాసులు, మాజీ పంచాయతీ సభ్యులు సయ్యద్ నాయిబ్ రసూల్, ఎస్ఎన్.రసూల్, ప్రసాదు, గురు స్వామి ,చుండూరి సత్యనారాయణ, కంచర్ల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -కనిగిరి


జోనల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంజుల

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా ఎపిటిఎఫ్ పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల పేర్కొన్నారు. కనిగిరిలోని ఎంఎస్ఆర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎపిటిఎఫ్ జోనల్ కార్యాలయాన్ని శనివారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలల పరిరక్షణకు ఎపిటిఎఫ్ సభ్యులు కషి చేయాలన్నారు. ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఆరు మండలాల ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం కనిగిరిలో జోనల్ కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుదన్నారు. ఉపాధ్యాయులు ఈ కార్యాలయ సేవలు వినియోగించుకోవచ్చని తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి బి.రఘుబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో కనిగిరి కీలకపాత్ర వహిస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు వాకా జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ రాజ్ కుమార్, ఎపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి విజయ సారథి, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్‌ఎం. కష్ణయ్య, జిల్లా సబ్ కమిటీ సభ్యులు శేషారావు, హనుమంతరావు, శివరామకష్ణ, రాష్ట్ర కౌన్సిలర్లు నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కనిగిరి జోన్ నాయకులు హజరత్ రెడ్డి దండే శ్రీనివాసులు కెవి.సుబ్బయ్య పాకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలుగు బాపిస్టు చర్చి ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని కూనంనేనివారిపాలెం క్రిష్టియన్‌పాలెం కాలనీలో నూతనంగా నిర్మించిన తెలుగు బాపిస్టు చర్చిని నల్లూరి పౌండేషన్ అధినేత,ప్రవాస భారతీయులు నల్లూరి వెంకటశేషయ్య, ప్రమీల దంపతుల చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించనున్నారు. కూనంనేనివారిపాలెం క్రిష్టియన్‌పాలెం కాలనీవాసులు తమ చర్చి చాలా చిన్నదిగా ఉన్నదని, వసతులు లేవని తమకు నూతన చర్చి నిర్మించాలని నల్లూరి పౌండేషన్ అధినేత నల్లూరి వెంకటశేషయ్యకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన నల్లూరి వెంకటశేషయ్య చర్చి నిర్మాణాన్ని చేపట్టారు. భారీ నిధులతో అన్ని వసతులతో విశాలమైన చర్చిని నిర్మించారు. ఆదివారం నల్లూరి వెంకటశేషయ్య, ప్రమీల దంపతులు క్రిష్టియన్‌పాలెం వాసుల సమక్షంలో ఆదివారం ప్రారంభించనున్నారు. ఈ సంధర్భంగా భారీ అన్నదానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచి బక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ నల్లూరి వెంకటశేషయ్య



ప్రారంభానికి ముస్తాబైన తెలుగు బాప్టిస్టు చర్చి

కాలనీవాసులు అడిగిందే తడవుగా చర్చి నిర్మించినట్లు తెలిపారు. కాలనీవాసులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో


నల్లూరివెంకటశేషయ్య,ప్రమీల దంపతులు

వెంకట శేషయ్య చూపిన చొరవ మరువలేనిదన్నారు. వెంకట శేషయ్య కరోనా కాలంలో వేలాది టన్నుల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేసి ప్రజలను ఆదుకున్నారు. కెవిపాలెంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీరు అందిస్తున్నారు. కూనంనేనివారిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తున్నారు. దాతలకు వెంకట శేషయ్య స్ఫూర్తిదాయకంగా నిలిచారు.


వివాహ వేడుకల్లో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ

వివాహవేడుకల్లో బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం నాగంపొట్లపాలెం గ్రామంలో పాస్టర్ గన్నెపూడి దావీదు కుమారుడి వివాహ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.


ఎంఇఒకు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

ఎంఇఒకు వినతి

ప్రజాశక్తి-జరుగుమల్లి

ఎన్నికల సిబ్బందికి వంట చేసిన కూలి డబ్బులు అడిగితే సమాధానం చెప్పేవారే లేరని కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు వాపోతున్నారు. తమకు కూలి డబ్బులు ఇప్పించాలని కోరుతూ ఎంఇఒ బత్తల నాగేంద్ర వదన్‌కు కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతనెల 12, 13 తేదీల్లో డిఇఒ ఆదేశాల మేరకు పోలింగ్ సిబ్బందికి తహశీల్దారు కార్యాలయం వద్ద వంట చేసి పెట్టినట్లు తెలిపారు. మొత్తం 38 పోలింగ్ కేంద్రాల పరిధిలోని సిబ్బందికి రెండు రోజుల పాటు ఉదయం టిఫెన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం, టీ అందించినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన కూలి డబ్బులు అడిగితే తహశీల్దారు నుంచి నుంచి స్పందన కరువైనట్లు తెలిపారు. ఈ విషయమై ఎంఇఒ బత్తల నాగేంద్రవదన్‌ను వివరణ కోరగా డిఇఒ ఆదేశాల మేరకు ఎన్నికల సిబ్బంది ఇబ్బంది లేకుండా భోజనం తయారు చేయాలని తహశీల్దారు కుకింగ్ ఏజెన్సీ నిర్వాహకులను కోరినట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఎవరికీ కూలి ఇవ్వడం లేదని తెలిపారు.

పోషకాహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని రుచిగా.శుచిగా అందించాలని ఎంఇఒలు రమణయ్య , టి.రవి తెలిపారు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు ఎంఆర్‌సి కార్యాలయంలో శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమతుల్య ఆహారం ఎలా తయారు చేయాలనే అంశాలపై మండల విద్యాశాఖాధికారులు, జిల్లా ఎండిఎం కోఆర్డినేటర్ కాశీవిశ్వేశ్వర శర్మ ,వంట రిసోర్స్ పర్సన్ షేక్ మీరాబి వివరించారు. అనంతరం కుక్ కం హెల్పర్స్ తయారు చేసిన వివిధ రకాల వంటకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ నాగార్జున, వెంకాయమ్మ, సిఆర్‌పిలుకళ్యాణి,వెంకట్రావు,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి జువ్విగుంట, అయ్యావారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన రైతులు1,215 పొగాకు బేళ్లు అమ్మకానికి తెచ్చారు. అందులో 1,137 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 78 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.350, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.279.36 పైసలు పలికినట్లు వేలం నిర్వాహణాధికారి తెలిపారు.

దుర్వాసనలో ఎవర్'గ్రీన్'

- పచ్చదనం లేదు... పరిశుభ్రతా లేదు
- కంపు కొడుతున్న సప్లయ్ ఛానల్
- భరించలేమంటున్న స్థానికులు
- వృథా అయిన రూ.1.20 కోట్లు
- ఇదీ 'అర్బన్ గ్రీన్ ప్రాజెక్టు' పరిస్థితి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంచాలని, తద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ప్రభుత్వం తలచింది. ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా జరిగింది. పచ్చదనం లేదు.. ఆహ్లాదం అంతకన్నా లేదు.. పైగా అపరిశుభ్రత పెరిగింది. తద్వారా కంపు మాత్రమే మిగిలింది. పచ్చదనం కోసం ఖర్చు చేసిన రూ.1.20 కోట్లు వృథా అయ్యాయనే విమర్శలకు మార్కాపురం పట్టణ పరిధిలోని సప్లయ్ ఛానల్ వేదికగా నిలిచింది.

మార్కాపురం పట్టణం మధ్య భాగంలో గుండ్లకమ్మ నది నుంచి మార్కాపురం చెరువుకు నీటిని సరఫరా చేసేందుకు సప్లయ్ ఛానల్ గతంలో ఏర్పాటు చేశారు. గుండ్లకమ్మ నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉన్న సమయంలో మార్కాపురం చెరువులోకి వర్షపు నీటిని



ఇళ్లలోని మురుగు, వృథా నీటిని కాలువలోకి పంపేందుకు అమర్చిన పైపులు



మురుగునీటితో నిండిన సప్లయ్ ఛానల్



కాలువ అంచున నిర్మించిన జాలీ

సప్లయ్ ఛానల్ ద్వారా నింపుతారు. నివాసాల మధ్యన ఈ సప్లయ్ ఛానల్ ప్రవహిస్తుండటంతో ఆహ్లాదకంగా మార్చాలని అధికారులు నిర్ణయించారు. సప్లయ్ ఛానల్‌కు ఇరువైపులా గడ్డిని పెంచడం, మొక్కలు నాటి పెంచడంతో పచ్చదనంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా 'అర్బన్ గ్రీన్ ప్రాజెక్టు'కు ప్రతిపాదనలు పంపారు. రూ.1.20 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో తగిన విధంగా పనులు జరగలేదనే విమర్శలు ఉన్నాయి. కేవలం సప్లయ్ ఛానల్‌కు ఇరువైపులా జాలీ కంచెను మాత్రం ఏర్పాటు చేశారు. సప్లయ్ ఛానల్‌కు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను మాత్రం తొలగించారు. సప్లయ్ ఛానల్‌కు ఇరువైపులా ఖాళీ స్థలం ఉన్నచోట చెట్లు నాటాల్సి ఉండగా... కనీసం మొక్క కూడా నాటలేదు. నామమాత్రపు పనులతో మమ అనిపించారనే అపవాదు మూటగట్టు కున్నారు అర్బన్ గ్రీన్ ప్రాజెక్టు అధికారులు.

ఇదే సప్లయ్ ఛానల్‌కు ఇరువైపులా నివాసాలు ఉన్నాయి. గతంలో మాదిరిగా ఇళ్లలోని వృథా నీరు అంతా సప్లయ్ ఛానల్‌లోకి ప్రవేశించేలా పైపులు నిర్మించుకున్నారు. అపార్టుమెంట్లు సైతం వృథా నీటిని సప్లయ్ ఛానల్‌కు మళ్లించారు. కొందరు మురుగుదొడ్ల వ్యర్థం కూడా సప్లయ్ ఛానల్‌కు వదులుతున్నట్లు తెలిసింది. మురుగు నీరంతా నివాసాల మధ్యలోని సప్లయ్ ఛానల్ ద్వారా చెరువుకు చేరుతోంది. సప్లయ్ ఛానల్ మార్గంలో ప్రయాణించాలన్నా కంపుతో ముక్కు మూసుకోవాల్సిందే. అక్కడ నివాసం ఉండాలన్నా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. కంపు తొలగించేందుకు... గ్రీనరీ పనులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మార్కాపురం వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎం జగన్‌కు మేరుగు స్వాగతం

ప్రజాశక్తి-సంతనూతలపాడు



సీఎంకు స్వాగతం పలుకుతున్న మంత్రి మేరుగు నాగార్జున

విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగివచ్చిన ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డికి శనివారం ఉదయం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో పలువురు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రి, వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున, బాపట్ల ఎంపీ, ఆ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు తదితరులున్నారు.

హనుమజ్జయంతి వేడుకలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పలు గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడులోని జెండా చెట్టు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమజ్జయంతి వేడుకలు నిర్వహించారు. గత 40 రోజుల నుంచి హనుమాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చంద్రపాలెంకు చెందిన రామిశెట్టి దామోదర్‌రావు ఆధ్వర్యంలో 40 రోజులు పాటు భజనలు నిర్వహించారు. గత 15 సంవత్సరాల నుంచి యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. అర్చకులు గూడా శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఆకు పూజలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. గుమ్మళంపాడు గ్రామ పరిసరాలలో వెంచేసియున్న ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

యర్రగొండపాలెం: హనుమాన్ జయంతి సందర్భంగా యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆవరణలోని ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులకు పులిహోర, దద్దోజనం, పాయసం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ పి చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ పిల్లి ఆవులయ్య, మాజీ రేడియోగ్రాఫర్ ఎన్ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి అతిథి గృహం ఉద్యోగి ఎం సుబ్బయ్య, ఐటిడిఏ అంబులెన్స్ డ్రైవర్ నలగాటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండలంలోని కటకానివానిపల్లి, బోడేనాయక్ తండా, బొమ్మలాపురం, దోర్నాల, చిన్న గుడిపాడు, హసనాబాద్ తదితర గ్రామాల్లో శనివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమాలు నిర్వహించారు. కోలాటం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో శనివారం సాయంత్రం హనుమాన్ శోభాయాత్ర జరిగింది. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ వేడుకను నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్ర మార్కాపురం పట్టణంలోని ప్రధాన వీధుల్లో సాగింది. యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్ఐ షేక్ అబ్దుల్ రెహమాన్, మార్కాపురం రూరల్ ఎస్ఐ ఎం వెంకటేశ్వరనాయక్ ఇతర పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

పెద్దదోర్నాల శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథపాలకుడు డి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వేసవి శిక్షణా తరగతులను నిర్వహించారు. 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు కథలు చదివించడం, కథలు చెప్పించడం, చదరంగం, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి జి శరణ్య, రెండో బహుమతి ఎం సుప్రియ, మూడో బహుమతి ఎస్ డేవిడ్ గెలుచుకున్నారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.



అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ఏజెంట్లు నిబంధనలు పాటించాలి

సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజాశక్తి-మార్కాపురం

ఈనెల 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపులో కౌంటింగ్ ఏజెంట్లు అందరూ ఎన్నికల నిబంధనలకు లోబడి వ్యవహరించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా కోరారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో అభ్యర్థులతో పాటు కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో ఏజెంట్లు ఎలా వ్యవహరించాలి అనేదానిపై వివరించారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజా తీర్పు అందరూ గౌరవించాల్సిందేనన్నారు. కౌంటింగ్ సమయంలో గొడవలకు పాల్పడితే ఇబ్బంది పడతారని గుర్తు చేశారు. కౌంటింగ్ సమయం అంతా ప్రశాంతంగా ముగిసేలా పలు రాజకీయ పార్టీల నియమించుకున్న కౌంటింగ్ ఏజెంట్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో పలువురు అభ్యర్థులతో పాటు కౌంటింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు

పోలీస్, రెవెన్యూ శాఖ సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, నియోజకవర్గ ఎన్నికల అధికారి వెంకట సత్యనారాయణ అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని తహశీల్దారు కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, వివిధ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గ ఓట్ల పోలింగ్‌కు ఒంగోలులో అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు చెప్పారు. ఎగ్జిట్ పోల్ ఫలితాల అనంతరం అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బైండోవర్ కేసులపై యాక్షన్ తీసుకోవాలన్నారు. రోడ్లపై రాళ్లు, కర్రలు లేకుండా చూడాలని సూచించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, కూడళ్లపై అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బైండోవర్ కేసులపై తక్షణ చర్యలు తీసుకొని నగదు చెల్లించని వారిని అరెస్ట్ చేయాలన్నారు. జూన్-3వ తేదీ రాత్రి, 4వ తేదీ అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. పరారీలో ఉన్న వారిని జిల్లాలోకి అనుమతించవద్దన్నారు. లూజ్ పెట్రోల్, బాణాసంచాలకు అనుమతి లేదని, పోలీస్, రెవెన్యూ శాఖ సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి నిబంధనలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రజలు గుంపులుగా ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, వివిధ పార్టీల ఏజెంట్లు, రెవెన్యూ అధికారులు, ఆర్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి చేయూత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



నిత్యావసర సరుకులు అందజేస్తున్న జబివుల్లా మిత్రబృందం

యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న నల్లబోతుల ప్రసాద్ అనే నిరుపేద గుడారం ప్రమాదవశాత్తు తగలబడి పూర్తిగా దగ్ధమైంది. బట్టలు, నిత్యావసర సామగ్రి కాలి బూడిదయ్యాయి. విషయం తెలుసుకున్న యర్రగొండపాలెంకి చెందిన ఎస్ఎంఆర్ అండ్ సన్స్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ జబివుల్లా తన మిత్రబృందంతో కలిసి శనివారం నిరాశ్రయుడైన నల్లబోతుల ప్రసాద్‌ను పరామర్శించాడు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. 25 కేజీల బియ్యం, దుస్తులు, ఇతర వంట సామగ్రిని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబు, పఠాన్ ఇమ్రాన్, కనకారావు, ఇస్మాయిల్, మోను, నజీర్, కరిముల్లా, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు సహకరించాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా అందరూ సహకరించాలని మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బొడిచర్ల గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కాపురం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారి కార్యాలయ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో, గ్రామాల్లో ఎటు వంటి అల్లర్లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచ రిస్తే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వాలని ప్రజలను కోరారు. తగిన ఆధారాలు చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని గ్రామస్తులకు సూచించారు. ఈ సోదాల్లో మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, పలువురు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లమడ వాగు కట్టలను కాపాడండి



మట్టి తవ్విన కట్టలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల

వేలాది ఎకరాల పంట పొలాలను వరద ముంపు నుండి రక్షించే నల్లమడ డ్రెయిన్ మట్టికట్టల నుండి అక్రమంగా మట్టి తరలించుకపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని నల్లమడ డ్రెయిన్ కరకట్టల పరిరక్షణ నిజ నిర్ధారణ కమిటీ నాయకులు కారుమూరి విజయకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీ నాయకులతో కలిసి న్యాయవాది జమ్రుద్ బాషా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల తూర్పు పిన్ని బోయిన వారిపాలెం, కప్పలవారిపాలెం గ్రామాల మధ్య 15అడుగుల ఎత్తులో ఉన్న వాగు కట్టలు వెయ్యి అడుగుల పొడుగునా అక్రమార్కులు మట్టి తరలించుకుపోయిన అధికారులు కనీసం కన్నెత్తి చూడలేదని అన్నారు. కొన్ని నెలల క్రితం జిల్లెళ్ళమూడి, మూలపాలెం గ్రామాల వద్ద నల్లమడ వాగు కట్టల మట్టిని తవ్వేసి కొండలుగా ఉన్న కట్టలను నేల మట్టం చేశారని అన్నారు. ఇంత జరుగుతున్నా డ్రైనేజీ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాల మెరక కోసం, కట్టలను విచ్చలవిడిగా తవ్వేస్తున్నా డ్రైనేజీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నతీరు రైతులను ఆందోళనకు గురిచేస్తుందని అన్నారు. కట్టలు బలహీనపడి వరదలు సంభవిస్తే వేలాది ఎకరాలు పంట నష్టంతో పాటు ఊళ్ళకు ఊళ్ళు వరద నీటికి కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కట్టలు తవ్వేస్తుంటే డ్రైనేజీ, రెవిన్యూ, సచివాలయ సిబ్బందికి తెలిసినప్పటికీ కనీసం నియంత్రించే ప్రయత్నం కూడా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రెయిన్ కట్టల మట్టిని అక్రమ తరలింపును నిలువరించకపోతే నల్లమడ పరివాహక ప్రాంతం ముంపు బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వరదలు సంభవించి వాగుకు గండ్లు పడితే గండ్లు పూడ్చేందుకు తట్టెడు మట్టి కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా రైతులకు నష్టాలు మిగిలిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కరిగిపోతున్న నల్లమడ డ్రెయిన్ కట్టలపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులు, అక్రమ తవ్వకం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కట్టల మట్టి తవ్వకాలను నిలువరించాలని కోరారు. కమిటీ సభ్యుడు బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ మట్టి అక్రమ తవ్వకాలపై అనేక సార్లు పోలీసులు, డ్రైనేజీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. అందువల్లే నల్లమడ వాగు కట్టలు బోదికాలువ గట్ల కంటే దారుణంగా తయారయ్యాయని అన్నారు. వరదలు సంభవిస్తే పెను ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పంట పొలాలు వరద ముంపు బారి నుండి రక్షించాల్సిన నలమడవాగు కట్టలు బలహీనంతో పడితే విపత్తులు సంభవించిన సమయాల్లో దాన్ని ఆపడం ఎవరి తరం కాదన్నారు. డ్రెయిన్ కరకట్టల పరిరక్షణకు ప్రభుత్వం పర్యవేక్షణ సిబ్బందిని నియమించాలని కోరారు. సమావేశంలో కమిటీ సభ్యులు జమ్రుద్ భాష, కోట వెంకటేశ్వరరెడ్డి, బిఎస్‌పి నాయకులు గుదే రాజారావు, ఎన్ఎస్ గుప్తా, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు జివి బ్రహ్మం, స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు.



నల్లమడవాగు కట్టల పరిరక్షణ నిజనిర్ధారణ కమిటీ నాయకులు

'అద్దంకి కథలు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

"అద్దంకి కథలు" పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ సభకు ఆర్‌వి రామారావు అధ్యక్షత వహించారు. వామరాజు వెంకటేశ్వరరావు సభాహ్వానం చేశారు. నంబూరి బాలభార్గవి పాడిన ప్రార్థనా గీతంతో సభ ప్రారంభించారు. చారిత్రక ఆనవాళ్ళను తనలో ఇముడ్చుకొని నాటికి, నేటికి విరాజిల్లుతున్న అద్దంకి గుండె చప్పుళ్ళు "అద్దంకి కథలు" పుస్తకమని రాఘవరావు అన్నారు. సభలో డివిఎం సత్యనారాయణ మాట్లాడుతూ మది మదిలో అద్దంకి ఉన్నదని, అద్దంకి వైభవానికి ముంజేతి అద్దం"అద్దంకి కథలు" పుస్తకమని శ్లాఘించారు. పుట్టంరాజు చక్రధర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. రుద్రయ్య మాట్లాడుతూ ఈ పుస్తకం అపూర్వమైనదని అన్నారు. ఈపుస్తకాన్ని శ్రీరామ చంద్రమూర్తి రాయడంతోపాటు మిగిలిన కవులను భాగస్వామ్యులను చేయడం అభినందించతగ్గ విషయమని అన్నారు. అద్దంకి గ్రామ శిథిలాల వెనుక దాగిన ఎన్నో రహస్యాలను తెలుసుకోవడానికి చరిత్ర పుటలను త్రవ్వి కథల రూపంలో పుస్తకాన్ని తీసుకొచ్చిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అభినందనీయుడని పుస్తకాన్ని సమీక్షించిన అన్నమనేని



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయిత, నాయకులు

వెంకటరావు అన్నారు. అద్దంకి కవుల రచనల సమాహారమని అన్నారు. మరుగున పడిన మాణిక్యాలను, స్వాతంత్ర్య సమరయోధులు, వాగ్గేయకారులు, కవులు, కళాకారులు, మేటినటులు, పుణ్యక్షేత్రాలు, ప్రసిద్ధికెక్కిన మహనీయుల జీవిత విశేషాలను వివరిస్తుందని వారణాసి రఘురామశర్మ అన్నారు. నేటి యువతరానికి ఎంతో స్ఫూర్తి నిచ్చే కథల సంపుటే ఈ పుస్తకమని గాడేపల్లి దివాకరదత్తు, లక్కరాజు చంద్రశేఖర్, జె ప్రతాప్, కొండకావూరి కుమార్, చప్పిడి వీరయ్య, నెమలిదిన్నె రమణారెడ్డి పేర్కొన్నారు. పుస్తక రచయిత పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, ఆయన సతీమణి శైలజను సాహితీ మిత్ర మండలి లక్కరాజు శ్రీనివాసరావు, చుండారి మురళీ సుధాకరరావు, వామరాజు వేంకటేశ్వరరావు, అడుసుమల్లి అనంత కోటేశ్వరరావు, జి హరనాద్‌బాబు, ప్రసాదు, కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, చిన్నిమురళీకృష్ణ, కుందా సుబ్బారావు, వామరాజు వేంకటేశ్వరరావు, కుందా సుబ్బారావు, కోలలపూడి శ్రీనివాసరావు, కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, ఓరుగంటి శ్రీనివాసరావు, అద్దంకి బ్రాహ్మణ సేవాసమితి బాధ్యులు జమ్మలమడక హనుమంతరావు, ఈదర శివప్రసాదు, సృజన సంస్థ బాధ్యులు మలాది శ్రీనివాసరావు, సంకా బాబు, ప్రకాశం మిత్ర మండలి బాధ్యులు మహమ్మద్ రఫీ సత్కరించారు. కార్యక్రమంలో పుట్టంరాజు చక్రధర్, తాండవ కృష్ణ, ఓరుగంటి శ్రీనివాసరావు, అద్దంకి లెవీప్రసాదు, సందిరెడ్డి శ్రీనివాసరావు, మారం కోటేశ్వరరావు, కందికట్ల సత్యం, తమ్మన శ్రీనివాసరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, పసుపులేటి ఆంజనేయులు, అళహరి హరిబాబు, ఎన్ రాఘవ, శేషగిరి, బాలు, సామంతపూడి హనుమంతరావు, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాదు, జాగర్లమూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి - రేపల్లె

హనుమాన్ జయంతిని సందర్భంగా మండలంలోని ఉప్పూడి గ్రామంలో అన్నదానం చేశారు. గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద విగ్రహ కమిటి సభ్యులు అల్లంశెట్టి నరేష్ ప్రత్యేక పూజలు చేశారు. గత మూడేళ్లుగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంకొల్లు : హనుమాన్ జయంతి సందర్భంగా షోభాయాత్ర హరి హర దార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తటాక ఆంజనేయ స్వామి వద్ద యాత్ర ప్రారంభించి బస్టాండ్లోని ఆంజనేయస్వామి, విష్ణాలయం వద్ద ఉన్న ఆంజనేయ స్వామి, పర్చూరు రోడ్డులోని ఆంజనేయ స్వామి విగ్రహం వరకు యాత్రను నిర్వహించారు. పొలిమేర ఆంజనేయస్వామి గుడి వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం చేశారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ ఎస్ శ్రీనివాస కుమార్ అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక తనిఖీలు శనివారం చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని హెూటళ్ళు, బేకరీలు, మెకానిక్ షెడ్లు, పలు వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ షాపు యజమానులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 18ఏళ్ళలోపు బాలలను పనిలో పెట్టుకో కూడదని అన్నారు. బాల కార్మిక చట్టాలు అతిక్రమించి ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకున్నట్లైతే వారిపై బాల కార్మిక చట్టం ప్రకారం జైలు శిక్ష, జరిమాన విధించడం జరుగుతుందని అన్నారు. నైపుణ్యవంతమైన యువతను అభివృద్ధి చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. భారత దేశాన్ని బాల కార్మిక రహిత దేశంగా నిర్మించడానికి కృషి చేయాలని అన్నారు. బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని సూచించారు. పిల్లలను పనిలో



పట్టణంలోని హెూటల్ వద్ద తనిఖీలు చేస్తున్న అధికారులు

పెట్టుకోవడం నేరమని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల, చీరాల కార్మిక శాఖ సహాయ అధికారులు ఆర్ అబ్రహం, రామకృష్ణ, సాంఘిక సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాహేలు, సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు బడుగు కిషోర్, మర్రిపాల నాగరాజు, షాడోస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ రాజా సాల్మన్, ఐసిడిఎస్ ప్రతినిధి పురుషోత్తం, సాంఘిక సంక్షేమ, పోలీసు, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



భవిత సెంటర్లో దివ్యాంగ విద్యార్థులతో ఎంఈఓ

వికలాంగులకు ప్రభుత్వ సేవలు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని దివ్యాంగ విద్యార్థులకు భవిత సెంటర్ ద్వారా ప్రభుత్వం అందించే ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక భవిత సెంటర్ను ఆయన శనివారం సందర్శించారు. మే 1 నుండి జూన్ 9వరకు దివ్యాంగుల సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 18ఏళ్లలోపు 15 మంది దివ్యాంగ విద్యార్థులను గుర్తించామని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం విద్యా పరంగా కావాల్సిన సదుపాయాలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తమ దివ్యాంగ పిల్లలను బడిలో చేర్పించి విద్యార్థికి మంచి భవిష్యత్తు అందించాలని సూచించారు. జిల్లా సాహితీ విద్య సమన్వయకర్త మట్ట జ్యోస్న మాట్లాడుతూ భవిత సెంటర్ ద్వారా అందించే సేవలను వివరించారు. వివిధ రకాల వైకల్యం గల విద్యార్థులు భవిత సెంటర్ ద్వారా తమకు కావాల్సిన సదుపాయాలను కల్పించుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. భవిత సెంటర్‌కు పిల్లల్ని తీసుకు వచ్చేందుకు, తిరిగి ఇంటికి తీసుకెళ్లేందుకు రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. శిక్షణలో మెరుగైన విద్యార్థులను సాధారణ పాఠశాలల్లో చేర్చి ఉన్నత చదువులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ2 డి దినేష్ కుమార్, ఉపాధ్యాయులు పి వలీఖాన్, ఎ శేఖర్‌బాబు, పి శ్రీనివాసరావు, ఐఇఆర్‌టిలు జిపి రెడ్డి, బి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మందా కృష్ణమాదిగ

వరంగల్‌లో ఎంఆర్‌పిఎస్ కవాతు

ప్రజాశక్తి - చీరాల

జూలై 7న వరంగల్‌లో జరగనున్న 30ఏళ్ల మాదిగల ఆత్మ గౌరవ ఉధ్యమ కవాతుకు దేశ వ్యాప్తంగా ఉన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఐక్యత చాటాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఏండ్ల తరబడి అలుపెరుగని పోరాటం ఎంఆర్‌పిఎస్ చేస్తుందని అన్నారు. ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్లో ఆత్మగౌరవ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కనీవిని ఎరుగని రీతిలో మాదిగ జాతి కవాతు నిర్వచాలని తలపెట్టినట్లు తెలిపారు. వివిధ అంశాలపై చర్చించారు. ముందుగా ఇటీవల అనారోగ్యంకు గురైన ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజును పరామర్శించారు. మండలంలోని విజయనగరకాలనీలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ అధ్యక్షతన ఎంఆర్‌పిఎస్ జాతీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఆర్‌పిఎస్ తెలంగాణ అధ్యక్షులు నరేష్, ఎంఎస్‌పి ఎపి అధ్యక్షులు విశ్వనాద్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం, విజయనగర్ కాలనీ పెద్దలు తేళ్ల లక్ష్మీప్రసాద్, తేళ్ల దేవదనం, తేళ్ల ప్రసాద్, దుడ్డు ఏసుపాదం, నరేంద్ర, సత్యం, భిక్షాలు, రమేష్, ప్రకాష్, నాగరాజు, పవన్, రాంబాబు, అంకయ్య, వీరసేకర్ పాల్గొన్నారు.

బాలినేని చెబితే కేసులు పెడతారా..?

- బాలినేని కొడుకు, కోడలిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలి
- అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి లెక్కలు తేలుస్తాం
- ప్రెస్‌మీట్‌లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల ఫైర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రిమ్స్ ఘటనలో బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పిన వారిపై రౌడీ షీట్ ఎలా తెరుస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలు నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ 2000 మందితో ఒంగోలు రిమ్స్‌కు వచ్చి విధ్వంసం సృష్టించిన బాలినేని, ఆయన కుమారుడు, ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌లో చొరబడి.. దళితులను చెప్పుతో కొట్టిన బాలినేని కోడలిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. అసలు ఘటన వద్ద లేని, ఘటనకు సంబంధం లేని, పూర్వ నేరచరిత్ర లేని టిడిపి కార్యకర్తలపై రౌడీషీట్లు ఎలా తెరుస్తారని పోలీసులను ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు గంజాయి బ్యాచ్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నారో పోలీసులు చెప్పాలన్నారు. తాము ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా, వీడియో క్లిప్పింగులు ఫోటోలు ఇచ్చినా ఇప్పటివరకు వైసిపి గుండాలపై ఎన్ని కేసులు పెట్టారో పోలీసులు సమాధానం చెప్పాలని దామచర్ల డిమాండ్ చేశారు. సార్వత్రిక ఎన్నికలు,



మాట్లాడుతున్న దామచర్ల

కౌంటింగ్ కూడా ప్రశాంతంగా జరగాలని తాము కోరుకుంటున్నామన్నారు. వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి ఆగడాలు సహించలేని నియోజకవర్గ ఓటర్లు వారి ఓటు ద్వారా బుద్ధి చెబుతున్నారని తెలియజేశారు. రెండు రోజుల్లో తాము అధికారంలోకి వస్తామని, దాడులు చేసిన వారిని, రిమ్స్ ఘటనలో సంబంధం ఉన్న వారిని ఎవరినీ వదిలిపెట్టబోమన్నారు. పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తామని దామచర్ల హెచ్చరించారు. టిడిపి కార్యకర్తలు, నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు భయపడాల్సిన అవసరం లేదన్నారు. సమావేశంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు వై.శశికాంత్ భూషణ్ పాల్గొన్నారు.

వడదెబ్బతో ముగ్గురు మృతి

- శింగరాయకొండలో ఇద్దరు.. - మార్కాపురంలో ఒకరు..

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్, శింగరాయకొండ

జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ముగ్గురు మృతిచెందిన ఘటన శనివారం వెలుగుచూసింది. శింగరాయకొండలో ఇద్దరు మృతిచెందగా మార్కాపురంలో ఓ చిరువ్యాపారి మృత్యువాతపడ్డారు.

వడదెబ్బతో చిరు వ్యాపారి మతిచెందిన ఘటన మండల పరిధిలోని రాయవరంలో జరిగింది. రాయవరం గ్రామానికి చెందిన కంది శ్రీనివాసరెడ్డి(45) వత్తిరీత్యా మసాలా బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతిరోజూ లాగే శుక్రవారం తోపుడు బండి తీసుకొని గ్రామంలోని వివిధ కూడళ్ళ వద్దకు వెళ్లి విక్రయిస్తున్నాడు. ఎండ తీవ్రత కారణంగా సొమ్మసిల్లిపడిపోయాడు. శ్రీనివాసరెడ్డిని మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీనివాసరెడ్డి భార్య రమాదేవి అనారోగ్య కారణాల రీత్యా నాలుగు సంవత్సరాల క్రితమే మత్యువాతపడ్డారు. అప్పటినుంచి అన్నీ తానై శ్రీనివాసరెడ్డి తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నాడు. వడదెబ్బతో శ్రీనివాసరెడ్డి కూడా మృతిచెందడంతో ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వమే చొరవ తీసుకొని ఈ చిన్నారులను ఆదుకోవాలని బంధువులు కోరుతున్నారు.

శింగరాయకొండ: వడగాలుల దెబ్బకు శింగరాయకొండలో వేర్వేరు చోట్ల ఇద్దరు మృతి చెందాడు. సోమరాజుపల్లి గ్రామ పంచాయతీ లోని ఆవులవారిపాలెంకు చెందిన పోకూరి లక్ష్మమ్మ(80) భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న బస్సుషెల్టర్‌లో ఉంటోంది. వడగాలుల దెబ్బకు తట్టుకోలేక శనివారం మృతి చెందింది.

- శింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో ఓ వృద్ధుడు (60) ఐస్ బండి వేసుకొని జీవనం సాగిస్తున్నాడు. వడదెబ్బతో శనివారం మధ్యాహ్నం మృతిచెందాడు. వీరిద్దరి కోసం బంధువులెవరూ రాకపోవడంతో.. ఇద్దరి మృతదేహాలకూ ఎస్ఐ శ్రీరామ్ సూచనలతో యువనేస్తం ఫౌండేషన్ చైర్మన్ అంకెపల్లి బంగారుబాబు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

తనిఖీల కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ వద్ద బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఈ నెల 1 నుంచి 30 వరకు జరిగే ప్రత్యేక తనిఖీల కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ దుకాణాలు, వాణిజ్య సంస్థలు, హొటల్, సినిమా థియేటర్, మెకానిక్ షాప్స్, వెల్డింగ్ షాప్స్, ఇటుక బట్టీలు, పొగాకు గ్రేడింగ్ పాయింట్, గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు, హెచరీలలో చిన్న పిల్లలతో పని చేయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలకార్మికులు ఎక్కడైనా పని చేసినట్లు చూసిన పోలీస్ డయల్ 100కు, చైల్డ్‌లైన్ నెంబర్‌లకు సమాచారం ఇవ్వవచ్చన్నారు. కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు బి.పద్మావతి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. మాధురి, సహాయ కార్మిక కమిషనర్లు యం. కోటేశ్వరరావు, కె.పవన్‌కుమార్, బి.అనితవాణి, ఏహెచ్‌టియు సిబ్బంది, రాజ్యలక్ష్మి, డిసిపిఒ దినేష్ కుమార్, పాల్గొన్నారు.

రేషన్‌లో మళ్లీ కోత..!

- ఈ నెల గోధుమపిండికీ ఎగనామం
- కొన్ని నెలలుగా కందిపప్పు అందని వైనం



రేషన్ సరుకులు అందజేస్తున్న ఎండియు ఆపరేటర్ (ఫైల్)

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రభుత్వం పేదల రేషన్ సరుకుల్లో కోత కొనసాగిస్తోంది. ఈ నెల రేషన్ కోటాలోనూ కోత పెట్టారు. కొన్ని నెలలుగా ఇంటింటికీ రేషన్ పంపిణీలో రాయితీ కంది పప్పునకు ఎగనామం పెట్టగా ఇప్పుడు గోధుమపిండి వంతు వచ్చింది. రాయితీకి గోధుమ పిండిని ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీ చేసేవారు. ఈ సరకు మంచి డిమాండ్ ఉంది. బహిరంగ మార్కెట్లో కేజీ రూ.45 నుంచి రూ.50 వరకు గోధుమ పిండిని కొంటున్నారు. రేషన్‌లో మాత్రం కేజీ రూ.16.50 అందిస్తున్నారు. దీంతో ప్రజలు పెద్ద సంఖ్యలో గోధుమ పిండిని తీసుకునే వారు. జూన్ నెలకు సంబందించి గోధుమ పిండిని నిలిపివేశారు. దీంతో బియ్యం, పంచదార మాత్రమే జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 6,70,571 రేషన్ కార్డులు ఉన్నాయి. అందుకు గాను 1392 రేషన్ షాపులు ఉండగా వాటి పరిధిలో 385 ఎండీయు వాహనాల ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేస్తున్నారు. అందుకు గాను ఈనెల కోటా కింద 9560 మెట్రిక్ టన్నుల బియ్యం, 334 మెట్రిక్ టన్నుల పంచదార మంజూరయ్యాయి. కార్డుకి కేజీ చొప్పున గోధుమ పిండిని పంపిణీ చేసేవారు. ఈ లెక్కల 670 మెట్రిక్ టన్నుల వరకు గోధుమ పిండి సరఫరా అయ్యేది. జూన్ నెలకు గోధుమ పిండిని సరఫరా చేయకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఆది నుంచి కోతలే..

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీ ర్యమైంది. సన్న బియ్యం ఇస్తామని గొప్పలు చెప్పి చివరికి ముతక బియ్యాన్నే ఈ అయిదేళ్లు పంపిణీ చేసింది. దీనికి సార్టెక్స్ అనే పేరు పెట్టింది. గత అయిదేళ్ల కాలంలో కందిపప్పు ఏ నెలా సక్రమంగా చౌక దుకాణాలకు సరఫరా చేయలేదు. ఈ ఏడాదిలో ఒక్కనెలా రాయితీ కందిపప్పు ఇవ్వలేదు. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు ధర రూ.200 ఉంది. రేషన్‌లో కిలో రూ.67కు ఇచ్చేవారు. దీంతో పేదలకు ఎంతో ఉపయోగపడేది. ఒకపక్క నిత్యావసర సరకుల ధరలు పెరిగిపోతుంటే రేషన్‌లో రాయితీ సరకులకు ఈ ప్రభుత్వం కోత పెట్టింది.

రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నాం..

అడపా ఉదయభాస్కర్, డిఎస్‌వో, ఒంగోలు



జిల్లాలో రేషన్ సరుకులను ఎండీయు వాహనాల ద్వారా ఇంటింటికీ సరకుల సరఫరా చేస్తున్నాం. బియ్యం, పంచదార పంపిణీకి ఏర్పాట్లు చేశాం. ప్రస్తుతం ఇంకా గోధమ పిండి రాలేదు. సరకు రాగానే ఈ వాహనాలు ద్వారా కార్డుదారులకు అందజేస్తాం. నూరు శాతం కార్డుదారులకు రేషన్ సరకులు పంపిణీ జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తాం.

సమ్మర్ క్యాంప్ నిర్వహణ అభినందనీయం

- విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించటం గొప్ప విషయం
- డాక్టర్ చాపల వంశీకృష్ణ
- ముగిసిన సమ్మర్ క్యాంప్



డాక్టర్ వంశీకృష్ణ అందజేసిన జ్ఞాపికలతో విద్యార్థులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవడానికి, మానసిక ఉల్లాసం పొందటానికి సమ్మర్ క్యాంప్ నిర్వహించటం అభినందనీయమని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ అధినేత డాక్టర్ చాపల వంశీకష్ణ పేర్కొన్నారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత నెల 24 నుంచి ఈనెల 1వ తేదీ వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శనివారం ఉత్సాహంగా ముగిసింది. ముగింపు సందర్భంగా జరిగిన అభినందన సభలో పాల్గొన్న డాక్టర్ చాపల వంశీకష్ణ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు. మానసిక ఉల్లాసానికి, విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించుకోవడానికి ఇటువంటి క్యాంప్‌లు బాగా ఉపయోగపడతాయన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులంతా టివిలు, సెల్ ఫోన్ లకు పరిమితమైపోతున్నారని, తల్లిదండ్రులంతా ఉరుకులు, పరుగులతో జీవనం సాగిస్తూ విద్యార్థుల అభివద్ధిని విద్యాసంస్థలు చూసుకుంటాయన్న భ్రమల్లో ఉంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భంలో ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్ నిర్వాహకులు సమ్మర్ క్యాంపులు నిర్వహించి విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించటం గొప్ప విషయమన్నారు. వీటిని మున్ముందు కూడా కొనసాగించాలని నిర్వాహకులను అభినందించారు. సూర్య శ్రీ వికలాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్ధార్‌బాషా మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమాలకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ నగర సమగ్రాభివద్ధిలో భాగంగా, చిన్నతనం నుండి విద్యార్థుల్లో మెలకువలు పెంచే శిక్షణ కేంద్రాలు పెరగాలన్నారు. అలాంటి కేంద్రాలు నిర్వహిస్తున్న ఒంగోలు చిల్డ్రన్స్ క్లబ్‌కి నగరాభివద్ధి కమిటీ తరఫున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు. క్యాంప్ నిర్వాహకులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ మాట్లాడుతూ విజ్ఞానం, వినోదం, వికాసం, లక్ష్యాలతో విద్యార్థులలోని సజనాత్మకతను వెలికి తీసి, వారిలో శాస్త్రీయ భావాలు నింపేందుకు చిల్డ్రన్ క్లబ్స్ నిర్వహిస్తున్నామన్నారు. సమ్మర్ క్యాంపు లో గత 8 రోజులుగా పలు రకాల విద్యలలో మెళకువలు నేర్పామని, ప్రతి విద్యార్థిలో కొన్ని నైపున్యాలు దాగి ఉన్నాయన్నారు. వాటిని వెలికి తీసేందుకు పలువురు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, డాక్టర్లు, మేధావులు ఉపయోగపడ్డారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం జరగడానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహకారం అందించిన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. సమ్మర్ క్యాంపు లో పాల్గొన్న విద్యార్థులు ఎనిమిది రోజులపాటు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించారు. ఒంగోలు వాసి, యోగా ఛాంపియన్(రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం, జాతీయ స్థాయిలో 8వ స్థానం) వల్లెపు ధనుశ్రీ చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. రాధా రమణి భరతనాట్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో కొత్త విషయాలు నేర్పిన టీచర్లు, జెవివి సభ్యులు రామన్, వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, ప్రజానాట్యమండలి నగర కార్యదర్శి ఇంద్రజ్యోతి, జూనియర్ చాంబర్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు కోణంకి వరుణ్, ప్రజానాట్యమండలి మాజీ జిల్లా కార్యదర్శి జి.బాలకష్ణ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.